

డిజె, తీన్మార్లకు అనుమతుల్లేవ్ : ఎస్పి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో డిజె, తీన్మార్లకు ఎటువంటి అనుమతులు లేవని జిల్లా ఎస్పి యు.రవిప్రకాష్ అన్నారు. వినాయక నిమజ్జనాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఏలూరు కాలువ రేవు ప్రాంతాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగేలా తీన్మార్, డిజె ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేయరాదన్నారు. ఆయన వెంట డిఎస్పి శరత్కుమార్, పట్టణ సిఐ నాగరాజు ఉన్నారు.

పెనుగొండ :మండలంలోని సిద్ధాంతంలో వినాయక నిమజ్జనం జరిగే రేవుల వద్ద భద్రత ఏర్పాట్లను ఎస్పి రవిప్రకాష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజెలు, తీన్మార్లు ఎలాంటి అనుమతులు లేవన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఊరేగింపులు జరుపుకోవాలన్నారు.

వానలు.. లేవాయే..!



- వర్షాకాలం పూర్తవుతున్నా లోటు వర్షపాతమే
- ఆగస్టు, సెప్టెంబర్‌లోనూ పడని వర్షాలు
- భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం
- ఎక్కడికక్కడ అడుగంటిన చెరువులు
- పంటలపై రైతుల్లో ఆందోళన
- మెట్టలో రబీకి ఇబ్బందులు తప్పవంటున్న అన్నదాతలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వర్షాకాలం పూర్తవుతున్నా.. సరైనా వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయసాగుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వర్షాలు లేక ఇప్పటికే మెట్ట ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసిన పంటలు గట్టెక్కుతాయో లేదో తెలీక రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడులు పెట్టిన రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ప్రభావం రబీలోనూ వెంటాడతుందని రైతుల్లో గుబులు నెలకొంది. జూన్, జులై, ఆగస్టు సెప్టెంబర్ నాలుగు నెలలు వర్షాకాలం. ఒక్క జులై నెలలో తప్ప మిగిలిన మూడునెలలు జిల్లాలో లోటువర్షపాతమే నమోదైంది. ఆగస్టులో 238.8 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 90.9 మిల్లీ మీటర్ల వర్షం కురవడంతో 62 శాతం లోటు వర్షపాతం ఏర్పడింది. సెప్టెంబర్ నెలలోనైనా వర్షాలు పడతాయని అంతాభావించారు. ఈనెల మొదటి వారంలో వర్షాల వారంగా వాతావరణశాఖ ప్రకటించినప్పటికీ జిల్లాలో సరైనా వర్షాలు కురవలేదు. మరో పదిరోజుల్లో వర్షాకాలం పూర్తి కానుంది. సెప్టెంబర్‌లో ఇప్పటి వరకూ 109.5 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా, 78.2 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. రాబోయే పదిరోజుల్లో కూడా వానలు పడే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో ఈ ఈ ఏడాది వర్షభావ లోటు తప్పదని తేలిపోయింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రెండు జిల్లాల్లోనూ దాదాపు 4.50 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు చేపట్టారు. డెల్టాలో కాలువల సాగులో ఉన్న భూములకు ఇబ్బంది లేకపోయినప్పటికీ మెట్ట ప్రాంతంలో రైతులు మాత్రం వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఏలూరు జిల్లాలో గడిచిన పదోతేదీనాటికి 91శాతం సాగుభూమిలో మాత్రమే వరినాట్లు పడ్డాయి. దాదాపు 13 వేల ఎకరాల్లో నాట్లు పడలేదు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో నాట్లు పడ్డాయో లేదో అధికారులు వెల్లడించలేదు. చింతలపూడి, ద్వారకాతిరుమల, వంటి అనేక మండలాల్లో వర్షాల్లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడే చెరువులు ఎండిపోవడంతో పశువులకు తాగునీరు సైతం ఇబ్బందికరంగా మారింది. వర్షాభావలోటుతో జిల్లాలోని భూగర్భజలాలపై తీవ్రప్రభావం చూపుతుందని రైతులు చెబుతున్నారు. మెట్ట ప్రాంతంలో రబీలో పెద్దఎత్తున రైతులు వివిధ పంటలను సాగుచేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే భూగర్భజలాలు తగ్గిపోవడంతో వ్యవసాయ బోర్లు నుంచి నీరు సరిగా రావడంలేదని గగ్గోలు పెడుతున్నారు. రబీ సాగుపై మరింత ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే నెలనుంచి మొక్కజొన్న, పొగాకు వంటి పంటలను రైతులు మెట్ట ప్రాంతంలో పెద్దఎత్తున సాగుచేయనున్నారు. సాగునీరు అవసరం పడుతోంది. బోర్ల నుంచి నీరు సరిగా రాకపోతే పంటలు దెబ్బతింటాయని అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. ఎక్కడికక్కడ చెరువులు అడుగంటడంతో ప్రత్యామ్నాయ పరిస్థితులు కూడా కనిపించడం లేదు. ప్రభుత్వం అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళిక రూపొందించి రైతులకు సూచనలు చేస్తుందో లేదో చూడాల్సి ఉంది.



పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

రేషనలైజేషన్‌ను పగడ్బందీగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ పగడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. బుధవారం భీమవరం పురపాలక సంఘం పరిధి, రూరల్ గ్రామాల్లో ప్రకాష్‌నగర్, గునుపూడి, శ్రీరామపురం, రాయలం, వెంప, దురుసుమర్రు పోలింగ్ స్టేషన్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్ల గదులు, విద్యుత్తు, డోర్లు, కిటికీలు, టాయిలెట్స్, ర్యాంపు, పరిసరాలను జిల్లా కలెక్టరు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల ఘట్టంలో పోలింగ్ స్టేషన్ల రేషన్‌లైజేషన్ ప్రక్రియ అత్యంత ముఖ్యమైందన్నారు. ఒకటికి రెండు సార్లు, అవసరమైతే మూడోసారి పరిశీలించిన అనంతరమే పోలింగ్ స్టేషన్ల మార్పులు, చేర్పులు, కొత్తవి ఏర్పాటుపై కచ్చితమైన నివేదికలు సమర్పించాలన్నారు. అన్నీ పూర్తయిన తరువాత నియోజకవర్గాల వారీగా ఇఆర్ఒలు సమర్పించిన నివేదికలను ఎన్నికల ప్రధానధికారి కార్యాలయానికి సమర్పించడం జరుగుతుందన్నారు. కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలంటే 1,500 ఓటర్లు ఉండాలని, అలాగే ఇందుకనుగుణంగా ఈపి రేషియోను పరిశీలించి కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. 1500 ఓటర్లు దాటితే రెండో పోలింగ్ స్టేషన్‌కు ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ దాసి రాజు, పురపాలక సంఘం కమిషనర్ ఎం.శ్యామల, ఇన్‌ఛార్జి తహశీల్దారు జివిఎన్.పవన్‌కుమార్ పాల్గొన్నారు.


భీమవరం : పోలింగ్ స్టేషన్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా రేషనలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నియోజకవర్గ ఇఆర్ఒలను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జెసి ఎస్.రామ్‌సుందర్ రెడ్డితో కలిసి తాడేపల్లిగూడెం, ఉండి, నరసాపురం, పాలకొల్లు నియోజకవర్గ ఇఆర్ఒలతో సమావేశమై పోలీస్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు రెండు కిలోమీటర్ల పరిధిలోపు పోలింగ్ స్టేషన్‌ను కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. చేర్పులు, మార్పులు, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించడంతోపాటు, స్థానిక ప్రజల విజ్ఞాపనలను కూడా పరిగణలోనికి తీసుకోవాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ ఇర్ఒలు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

25న విజయవాడలో అంగన్‌వాడీల మహాధర్నా

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కళ్యాణి

ప్రజాశక్తి - భీమవరం

అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 25న విజయవాడలో మహా ధర్నా నిర్వహించనున్నామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి డి.కళ్యాణి తెలిపారు. యూనియన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు కె.రూనీ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. అనంతరం ధర్నాకు సహకరించాలని కోరుతూ జిల్లా ప్రాజెక్టు అధికారి సుజాతారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కంటే అదనంగా వేతనాలు చెల్లిస్తామన్న ముఖ్యమంత్రి జగన్ వాగ్దానం అమలు కాలేదని, కనీస వేతనాలు చెల్లించాలని మహాధర్నా చేపట్టనున్నామని తెలిపారు.



ఐసిడిఎస్ పీడీ సుజాతారాణికి వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

అంగన్‌వాడీల జీతాల పెంపు పట్ల ప్రభుత్వం సాగదీత ధోరణి అవలంబిస్తోందని, వాగ్దానాలు చేయడం తప్ప అమలు లేదని విమర్శించారు. జీతాలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ అమలు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా తదితర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెస్తున్నా, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హామీలివ్వడం తప్ప సమస్యలు పరిష్కారం చేయడం లేదని వాపోయారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 25న విజయవాడలో మహాధర్నా చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర యూనియన్ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ధర్నాలో పాల్గొనాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో యూనియన్ జిల్లా నాయకులు వైట్ల ఉషారాణి, పి.నాగరత్నం, మేరీ, రాజామణి, విజయలక్ష్మి, పెద్దింట్లు, దీన కుమారి, అనురాధ, రామకోటి ఉన్నారు.

నేటి నుంచి దళిత రక్షణ యాత్ర

జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజుల పాటు సాగనున్న యాత్ర

కెవిపిఎస్, వ్యకాస జిల్లా కార్యదర్శులు క్రాంతిబాబు, సత్యనారాయణ

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 21వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా దళిత రక్షణ యాత్ర ప్రారంభిస్తున్నట్లు కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు కె.క్రాంతిబాబు, జక్కంశెట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. దళితుల ఆత్మ గౌరవం, ఉపాధి, సంక్షేమం, సమానత్వం, సామాజిక న్యాయం సాధనకై జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో, 6 పట్టణాల్లో నాలుగు రోజులపాటు యాత్ర కొనసాగుతుందని తెలిపారు. దళితపేటల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం, సబ్‌ప్లాన్ నిధుల కేటాయింపు కోసం ఉద్యమిస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు మరింత పెరుగుతున్నాయని తెలిపారు. దేశంలో బిజెపి చేస్తున్న మతోన్మాద, కులోన్మాద దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. సాక్ష్యాత్తు రాష్ట్రపతి పట్ల కూడా కుల వివక్ష చూపడం దారుణమని పేర్కొన్నారు. సబ్‌ప్లాన్ నిధులు నిర్వీర్యం చేయడం అంటే దళితపేటల అభివృద్ధిని వెనుకబాటు చేయడమేనని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దళిత వ్యతిరేక విధానాలపై చేపట్టిన దళిత రక్షణ యాత్ర నేడు భీమవరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమవుతుందని, ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి హాజరవుతారని తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ యాత్రలో జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత, ప్రజా సంఘాల నాయకులు, దళిత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

కొనసాగిన టిడిపి నిరసనలు



పాలకొల్లు రూరల్ : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న స్థానికులు, నేతలు

ప్రజాశక్తి - ఆచంట

వైసిపి నీచ రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి అన్నారు. ఆచంటలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 8వ రోజు బుధవారం కొనసాగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపికి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబుపై స్కిల్ కుట్రకు పాల్పడ్డారని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచి గుబ్బల మాధవరావు, వైస్ ఎంపిపి తాళం శ్రీనివాసరావు, నేతలు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో భీమవరం టిడిపి కార్యాలయం వద్ద చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలు బుధవారం 8వ రోజు కొనసాగించారు. ఈ శిబిరాన్ని టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి ప్రారంభించి మాట్లాడారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, కష్ణ బలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంటా త్రిమూర్తులు మాట్లాడారు. దీక్షకు మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు, వైశ్య కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వబిలిశెట్టి కనకరాజు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో భీమవరం మండల అధ్యక్షుడు రేపు వెంకన్న, వీరవాసరం మండల ప్రధాన కార్యదర్శి వీరవల్లి శ్రీనివాస్, ఎంపిటిసి కడలి నెహ్రూ పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : మండలంలోని వరిదనం గ్రామంలో బుధవారం చంద్రబాబు నాయుడుకు మద్దతుగా సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛందంగా మహిళలు, యువత రోడ్డుపైకొచ్చి వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నేని గౌరినాయుడు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేని రోజా రమణి, నేతలు పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి నియోజకవర్గ నాయకులు నిర్వహిస్తున్న దీక్షకు జనసేన సంఘీభావం తెలిపింది. పట్టణ ప్రధాన సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. దీక్షలకు జనసేన నేత బొమ్మిడి నాయకర్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

నేడు వామపక్షాల రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - భీమవరం

విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్లకు నిరసనగా భీమవరం మెంటేవారితోట సుందరయ్య భవనంలో ఈ నెల 21వ తేదీ గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వామపక్ష నాయకులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సిపిఐ, సిపిఎం, ఫార్వర్డుబ్లాకు, ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు లంక కృష్ణమూర్తి, ఎంసిపిఐయు నాయకులు రొంగల సత్యనారాయణ హాజరుకానున్నట్లు తెలిపారు.

విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలి

భీమవరం : విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని డివైఇఒ డి.శ్రీరామ్ అన్నారు. స్థానిక చింతలపాటి బాపిరాజు మెమోరియల్ హైస్కూలులో 31వ జాతీయ సైన్స్ కాంగ్రెస్, ఉపాధ్యాయుల ఒకరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివైఇఒ శ్రీరామ్ మాట్లాడారు. ఎపి శాస్త్ర సాంకేతిక మండలి (ఎపిసిఒఎస్‌టి) జిల్లా సమన్వయకర్త మల్లుల శ్రీనివాస్ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ప్రాజెక్టులు ఎలా రూపొందించాలో ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను వినియోగించుకోండి

భీమవరం రూరల్ :ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. స్థానిక పురపాలక సంఘం పరిధిలో బలుసుమూడి బిసి కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటా సర్వేలో కలెక్టర్ పాల్గొని ప్రజలతో మాట్లాడారు. రోగ నిర్ధారణ ఆధారంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో వైద్య సూచనలు, వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రతి గడపకు ఆరోగ్య సేవలు ఆదించడానికి రాష్ట్ర ప్రభుత్వ శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటింటికీ ఆరోగ్య సిబ్బంది వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటారని, అక్కడే కావాల్సిన పరీక్షలు చేస్తారని చెప్పారు. అనంతరం ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు పెట్టి అవసరమైన వారికి కళ్లజోళ్లు, వినికిడి యంత్రాలు, తదితర పనిముట్లను, మందులు అందిస్తారన్నారు. ఎఎన్ఎం, ఆశా వర్కర్, వాలంటీర్ ముగ్గురు కలిసి ప్రతి ఇంటికి వస్తారని, ఇంట్లోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.

ఆక్వా రైతులను ఆదుకోవాలి

ఉండి : ఆక్వా రైతులను ఆదుకోవాలని, సన్న, చిన్న కారు కౌలు రైతుల రుణాలు రూ.రెండు లక్షల వరకు రద్దు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉండి సిఐటియు కార్యాలయంలో నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో హరేరామ్ పాల్గొని మాట్లాడారు. త్వరలో ఉండి మండల కేంద్రంలో ఆక్వా రైతుల సదస్సు నిర్వహించి ప్రణాళిక ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పొన్నమండ బాలకృష్ణ అభినందనీయులు : డిఇఒ

ప్రజాశక్తి - పాలకోడేరు

తాను పుట్టిన ఊరిలో తాను ఛైర్మన్‌గా ఉన్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ డైరీలు అందించిన పొన్నమండ బాలకృష్ణ అభినందనీయులని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ అన్నారు. గొరగనముడి శ్రీ స్వామి జ్ఞానానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యా కమిటీ ఛైర్మన్ బాలకృష్ణ అందించిన స్కూల్ డైరీల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఇఒ వెంకటరమణ చేతులమీదుగా 150 మంది విద్యార్థులకు డైరీలను పంపిణి చేశారు. అనంతరం డిఇఒను గ్రామ సర్పంచి గొట్టుముక్కల శివాజీరాజు, విద్యా కమిటీ ఛైర్మన్ పొన్నమండ బాలకృష్ణ, మాజీ సర్పంచి చెల్లబోయిన పాపారావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గృహ సారధులు మన్నే మహంకాళి వరప్రసాద్, దిడ్ల రవి, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పంపన రామకృష్ణ పాల్గొన్నారు.



డిఇఒ వెంకటరమణను సత్కరిస్తున్న వక్తలు

స్పందన ఫిర్యాదుపై విచారణ

పాలకోడేరు :మోగల్లు పంచాయతీ కార్యదర్శి కనుమూరి వెంకటరాజుపై కె.శ్యామ్‌కుమార్, మరి కొంతమంది గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పంచాయతీరాజ్ గ్రామాభివృద్ధి విస్తరణాధికారి కాకర్లమూడి నాగేంద్రకుమార్ బుధవారం విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి అవినీతికి పాల్పడుతున్నారని గతంలో వార్డు మెంబర్లు ఇచ్చిన ఫిర్యాదుపై ఏప్రిల్ 11వ తేదీన అప్పటి పాలకోడేరు ఇఒపిఆర్‌డి రెడ్డయ్య విచారణ చేపట్టారు. ఆ నివేదికను ఎంపిడిఒ మురళీగంగాధర్ డిపిఒ మల్లికార్జునరావుకు నివేదించినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని శ్యామ్‌తో పాటు మరి కొంతమంది స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా ఇఒపిఆర్‌డి కాకర్లమూడి నాగేంద్రకుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటరాజు, సచివాలయం కార్యదర్శి మహాలక్ష్మి, ఫిర్యాదుదారులు కె.శ్యామ్‌కుమార్, గ్రామస్తులను విచారించారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఇఒపిఆర్‌డి నాగేంద్రకుమార్ తెలిపారు.

ఆదర్శప్రాయులు ఎఎస్.రావు

జయంతి వేడుకల్లో వక్తలు

భీమవరం : ప్రఖ్యాత అణు శాస్త్రవేత్త, హైదరాబాద్ ఇసిఐఎల్ ఫౌండర్, పద్మభూషణ్ డాక్టర్ ఎఎస్.రావును ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. మోగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఎస్.రావు 109వ జయంతి వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. తాగునీటి చెరువుగట్టుపై ఉన్న ఎఎస్.రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. విద్యార్థులకు, యువతీ యువకులకు, శాస్త్రవేత్తలకు, భావితరాలకు ఆయన జీవితం ఆదర్శమన్నారు. అనంతరం 2022-23 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేల చొప్పున నగదు బహుమతులు, గోల్డ్‌మెడల్, సర్టిఫికెట్లను అందించారు. ఉత్తమ ఉపాధ్యాయులను డాక్టర్ ఎఎస్.రావు మెమోరియల్ అవార్డుతో సత్కరించారు. పాఠశాలలో ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతూ ప్రతిభ కనబరిచిన 26 మంది విద్యార్థులకు అవార్డులు అందించారు.

డిగ్రీ కళాశాలలో నాక్ బృందం పర్యటన

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులోని దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నాక్ బృందం బుధవారం పర్యటించింది. కళాశాలలో వివిధ సైన్స్ ల్యాబ్‌లు, డిజిటల్ గ్రంథాలయం, ఆధునిక ఇండోర్ క్రీడా మైదానం, విద్యార్థులకు వసతులు, ఇంగ్లీష్ ల్యాబ్, విద్యార్థినుల విశ్రాంతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. మధ్యప్రదేశ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దేవికా నందన్ గోస్వామి, డాక్టర్ మీనాక్షి ఖండిమత్, డాక్టర్ మైథిలి శ్రీనివాసన్ పర్యటించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ వీరికి సహకరించారు.

ఉత్తమ అధ్యాపకులకు సత్కారం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు పొందిన డిఎన్ఆర్ కళాశాల గణిత శాస్త్ర విభాగ అధ్యాపకురాలు డాక్టర్ బి.జ్యోతి, ఎకనామిక్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎవి.నాగవర్మలను కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించినట్లు అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎన్.విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ సోమరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు జి.పాండు రంగరాజు హాజరయ్యారు.

కాళ్ల :ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహిస్తే అవార్డులు వరిస్తాయని కాళ్ల ఎంఇఒ-1 అక్కబత్తుల రవీంద్ర అన్నారు. పెదఅమిరం మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయరాలిగా పని చేస్తున్న దొండపాటి ప్రసన్నభారతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పెదఅమిరం గ్రామంలో ఆమెకు బుధవారం ఎంఇఒ-2 గాదిరాజు కనకరాజు అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత బిఆర్ఎంకె.స్వామి, మాజీ సర్పంచి కతారి విశ్వనాథరాజు, ఎస్‌టియు సాయివర్మ, జిల్లా అవార్డు గ్రహీత వేటుకూరి రవికుమార్ రాజు, కృపానందం, వనజ, గ్లోరీ, రంగా ప్రసాద్, ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ పెనుమంట్ర సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నత్తా రామేశ్వరం సచివాలయంలో గ్రామస్థాయి పోషకాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గరువు, నత్తా రామేశ్వరం లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నత్తా రామేశ్వరం పంచాయతీ కార్యదర్శి శ్రీశైలపు నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు తమనంపూడి నాగసత్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.శాంతి, ఎం.సాయిమహాలక్ష్మి, ఎం.శ్రీదేవి, కొవ్వూరి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆచంట : వల్లూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య పాల్గొన్నారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన సంపూర్ణ పోషక పదార్థాలను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

భీమవరం రూరల్ : భీమవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా భీమవరం అర్బన్ పరిధిలో స్థానిక అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు బుధవారం పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జిల్లా డైరెక్టర్ బి.సుజాతరాణి హాజరయ్యారు.

తాడేపల్లిగూడెం : స్థానిక 18వ వార్డులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విశాలాక్షి ఆధ్వర్యంలో పోషకాహార మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాలాక్షి మాట్లాడారు.

అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు

ప్రజాశక్తి - పోడూరు

అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందిస్తామని జెడ్‌పిటిసి ఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో ఎంపిపి సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుమదం గ్రామ సర్పంచి తానేటి బాబూరావు, ఎంపిటిసి సభ్యులు మానేపల్లి శ్రీధర్, జిన్నూరు ఎంపిటిసి సభ్యులు రుద్రరాజు సత్యవతి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ డి.సుహాసిని, తహశీల్దార్ ఆర్‌వి.కృష్ణారావు, వైస్ ఎంపిపి గుబ్బల సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరాజు, సర్పంచులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల సమాచారం అందించరా?

మొగల్తూరు :గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల సమాచారం తమకు అందించడం లేదని కోమటితిప్ప సర్పంచి పులపర్తి సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. మొగల్తూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి సూర్యవతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఇటీవల మంజూరైన నూతన పింఛన్ల సమాచారం తమకు అందించలేదన్నారు. ఎంపిడిఒ బాబ్జిరాజు మాట్లాడుతూ సమాచారం అందించని వాలంటీర్లపై చర్యలు తీసుకుంటామన్నారు.

దాట్ల శ్రీదేవి ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి – కాళ్ల

సొంత గ్రామంపై మమకారంతో కాళ్లకూరు గ్రామంలో దాట్ల వెంకటరామరాజు తన కుమార్తె పేరు మీద దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. మండలంలోని కాళ్లకూరులో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు, బియ్యం, చికెన్‌లను పివిఎల్.నరసింహరాజు చేతుల మీదుగా బుధవారం అందించారు. వికలాంగులకు ట్రై సైకిల్, 20 కుటుంబాలకు సుమారు రూ.1.20 లక్షల విలువైన నిత్యావసర వస్తువులు, బియ్యం, చికెన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ బహుజన సమైక్య వ్యవస్థాపకులు సోదానపి గంగయ్య, సాధు శ్రీనివాస్, కెంగం పెద్దిరాజు, వేగేశ్న రామకృష్ణంరాజు, నంబూరి దుర్గ ప్రసాదరాజు, బొర్రా శ్రీధర్ రావు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

ఆచంట : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ఐక్యతను చాటుతాయని మండల సర్పంచుల చాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ అన్నారు. ఆచంట నియోజకవర్గస్థాయిలో అండర్-14, అండర్-17 బాలుర వాలీబాల్ పోటీలు కొడమంచిలి హై స్కూల్ ఆవరణలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సీతారామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో నియోజకవర్గం నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారెడ్డి, స్కూల్ పీడీ చిరంజీవి పర్యవేక్షణలో పోటీలు జరుగుతున్నాయని తెలిపారు.

CHANGE OF NAME

I CHALAPAKA VENKATA RAMANA JAMES S/O CHALAPAKA SHESHAYYA (LATE) D.NO 3-1-5, KOVEL STREET, ANDHRA BANK ROAD, NARSAPUR-534275, WG.DT. AP, I HAVE CHANGED MY NAME FROM CHALAPAKA JAMES (OLD NAME) TO CHALAPAKA VENKATA RAMANA JAMES (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME CHALAPAKA VENKATA RAMANA JAMES

ఒరిజనల్ దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, ముదినేపల్లి కాపురస్తులు అయిన యార్లగడ్డ వరలక్ష్మి అను నాకు పెయ్యేరు డాక్యుమెంట్ నెం. 738/2023, సర్వే నెం. 215/2F, 215/2G అను డాక్యుమెంట్ నా భర్త బైక్ సీట్ బ్యాగ్‌లో పెట్టుకొని వస్తుండగా దారిలో పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. కావున మా ఈ దస్తావేజులు (ఆస్తి పత్రాలు) దొరికినవారు ఈక్రింది ఫోన్ నెంబర్లకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

యార్లగడ్డ వరలక్ష్మి
భర్త: నాగార్జున, ముదినేపల్లి
సెల్: 9573712470, 9573749878

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మాధవరం బ్రాంచ్

భీమనాడి శ్రీనివాస్ పేరున దస్తావేజు నెం. 3124/2000 డాక్యుమెంటు కోర్టు నందు దావాలో ఉండి ఉన్నది. తదుపరి దావా అయిపోయిన తరువాత బ్యాంక్ ప్లీడరు గారు ఆ దస్తావేజును కోర్టు నుండి తీసుకొని మా బ్రాంచి నందు వాపసు పొగొట్టియున్నారు. ఆ డాక్యుమెంటు మా బ్రాంచ్‌నకు అంది యుండలేదు. తదుపరి ఆ ప్లీడరు గారు కాలం చేసినారు. కావున సదరు దస్తావేజు భీమనాడి శ్రీనివాస్ పేరున గల రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 3124/2000 ఎవరికైనను దొరికిన యెడల యూనియన్ బ్యాంక్, మాధవరం బ్రాంచి నందు వాపసు చేయగల ప్రార్థన.

ఇట్లు
సం/- బ్రాంచి మేనేజరు

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No. 1270 of 2018 in OA No.195 of 2016

IDBI Bank Limited, Danavaipeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Polisetti Uma Maheswara Rao and others
To
(CDR 2) Sri Kanumuri Kasi Raju, S/o Krishnam Raju, D.No.4-56, Raju Street, Bhimavaram, Akividu Mandal, W.G.Dist.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/195 of 2016 an amount of Rs.1,26,64,472/- (Rupees One Crore Twenty Six Lakhs Sixty Four Thousand Four Hundred Seventy Two Only) with interest @ 12.75% p.a. with yearly rests on the above said amount of from 22/02/2016 till realization and costs has become due against you (Jointly and severally).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 21/09/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, -
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and the seal of the Tribunal on this date: 27/07/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No. 264 of 2023 in OA No.298 of 2014

IDBI Bank Limited, Rajahmundry Branch, Rajahmundry
Versus
Sri Intl Chiranjeevi & Another
To
(CDR-1) Sri Inti Chiranjeevi, S/o Venkata Rao, D.No. 1-94/1, Prathipadu Village, Pentapadu Mandal, West Godavari District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/298/2014 an amount of Rs.72,91,655/- (Rupees Seventy Two Lakhs Ninety One Thousand Six Hundred Fifty Five Only) along with pendentellite and future interest @ 13.75% p.a. compounded yearly rests w.e.f. 28/05/2014 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 23/11/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, -
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal on this date : 03/08/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No.260 of 2023 in OA No.291 of 2014

IDBI Bank Limited, Rajahmundry Branch, Rajahmundry
Versus
Sri Adapa Rama Krishna & Another
To
(CDR-1) Sri Adapa Rama Krishna, S/o A. Bapi Raju, D.No. 1-183/2, Prathipadu Village, Pentapadu Mandal, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/291/2014 an amount of Rs 72,91,416/- (Rupees Seventy Two Lakhs Ninety One Thousand Four Hundred Sixteen Only) along with pendentellite and future interest @ 13.75% p.a. compounded yearly rests w.e.f. 28/05/2014 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 21/09/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, -
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal on this date : 03/08/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No.1308 of 2018 in OA No.26 of 2017

IDBI Bank Danavaipeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Tirumala Ramesh & Others
To
(CDR 4) Sri Kanumuri Kasi Raju, S/o K.Krishnam Raju, D.No.4-56, Raju Street, Bhimavaram, West Godavari District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/26/2017 an amount of Rs.1,00,53,315/- (Rupees One Crore Fifty Three Thousand Three Hundred Fifteen Only) along with pendentellite and future interest @ 13.15% p.a. with yearly rests w.e.f. 30/12/2016 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 21/09/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, -
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal on this date: 03/08/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

FORM NO.14
[See regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
